# భంగపాటు. భమిడి వెంకటేశ్వర్లు

హోటల్ సప్తపదిలో రూము నెంబరు పదహారు అందంగా అలంకరించబడి వుంది పదకొండు గంటలకు అక్కడ పెళ్ళిచూపుల కార్యక్రమం ఏర్పాటు చేయబడి వుంది అందుకోసం పదిహేనుమంది వరుళ్ళు రాబోతున్నారు వారి కోసం కుర్చీలు టేబుళ్ళు –నిర్వాహకుల కోసం వేదిక కూడా సిద్ధం చేయబడి వుంది రంగు రంగుల విద్యుత్తు దీపాలతో పాటు వింతైన ఫ్లవర్ వాజులు కూడా చూపరులని ఆకర్షించేట్టుగా వున్నాయి వేదిక ప్రక్క వున్న ఓ స్టూలు మీద బ్రీఫ్‌కేసు వుంది అందులో వివిధ పరిమాణాల్లో వున్న కరెన్సీ నోట్లు పెద్ద సంఖ్యలో చోటు చేసుకున్నాయి

ఆ కార్యక్రమానికి పెళ్ళికూతురు గాయత్రి ఆమెకు ఓ డిగ్రీతో పాటు పాతికేళ్ళ వయసుంది అయిదు అడుగుల ఆరంగుళాల ఎత్తు వుంది ఉద్యోగం వస్తే చేసేందుకు అభ్యంతరం లేదు ఆమెకు వచ్చిన పదహారు సంబంధాల్లో ఏదీ కుదరలేదు అందం, చదువు, ఉద్యోగంతో పాటు పెద్ద మొత్తంలో కట్నం యివ్వగలిగితేనే ఆడపిల్లలకు వివాహాలు జరుగుతున్న అసభ్య సమాజం యిది గాయత్రికి వరుళ్ళ మీద జాలి సానుభూతి, లేకపోలేదు ఎందుకంటే వారికేం కావాలో నిర్ణయించుకో లేకపోతున్నందుకు ఏ విషయంలో గ్రీన్ సిగ్నల్ యివ్వాలో నిశ్చయించుకోని బలహీనతల పట్ల బలహీనతలు పెంచుకోవడం

ఈ వ్యవహారంలో విసుగు చెందిన గాయత్రి పత్రికల్లో వరుడు కావలెను అని ప్రకటించింది. ఇది ఆమె తల్లిదండ్రులకు యిష్టం లేదు. అయితే కొందరి సలహా, ప్రోత్సాహం ఆమెనిలాముందుకు నడిపించింది

ఈ పేపరు పెళ్ళిళ్ళు పెద్ద ఫార్సు అన్నాడు తండ్రి.

'పేపరు మొగుడు మాత్రం తక్కువ కట్నాని కొస్తాడా అంది తల్లి

డబ్బు ఖర్చు, టైము వేస్టు అన్నారు సోదరులు

నిన్ను చూచిన వరుళ్ళు రకరకాల వ్యాఖ్యానాలు చేస్తారు అప్పుడు వచ్చే సంబంధాలు కూడా రావు అక్కయ్యలు చెప్పారు

గాయత్రి వారి మాటలు పట్టించుకో లేదు ప్రకటనకు ఇరవైమంది బదులిచ్చారు వారిలో పదిహేనుమందికి ఆమె ఉత్తరాలు వ్రాసింది ఇప్పుడు ఆ ప్రకటన చూసి ఎంపిక కాబడ్డ వరుళ్ళు సప్తపది హోటలు కొచ్చారు

రూము బయట ఒక నోటీసు బోర్డు వుంది అందులో గాయత్రి వివిధ భంగిమల్లో తీయించుకున్న ఫోటోలు పాస్‌పోర్టు కార్డు సైజుల్లో పేర్చారు

వరుళ్ళు ఫోటోలకేసి గుటకలు మింగుతున్నారు ఎవరికి వారే ఆమెను సొంతం చేసుకోటానికి ఆలోచనలు చేస్తున్నారు వీలయితే తమ కోరికలన్నీ తగ్గించుకొనేందుకు ప్రయత్నించాలనుకుంటున్నారు ఊహాగానాలు తారాస్థాయిలో ఉన్నాయి

మీతో పాటు ఉద్యోగం, జీతం, వయసుకు సంబంధించిన సర్టిఫికెట్లు తెచ్చారా అక్కడ నిలబడ్డ ఏభై అయిదేళ్ల వీరభద్రయ్య అడిగాడు వరుళ్ళ వైపు పరిశీలనగా చూస్తూ

గది ముందర ఓ రిజిస్టరువుంది అది చూపిస్తూ మీ పేరు అడ్రస్సు వ్రాసి సంతకం చేయండి వెళ్ళేటప్పుడు మీకిస్తామన్న ఏభై రూపాయల పారితోషికం తీసుకోండి అంది నలభై ఆరేళ్ల వసుంధర

'ఇది కొత్త ప్రయోగంలాగుంది అమ్మాయి నచ్చకపోయినా ఏభై రూపాయలు దక్కుతాయి రెండు మూడు రోజులు జల్సాగా గడపచ్చు కొందరు వరుళ్ళు అనుకున్నారు

టైము పదకొండు అయింది అభ్యర్థులు రిజిస్టర్లో వివరాలు రాసి సంతకం చేసాక లోపలకు ప్రవేశించారు వారిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు వీరభద్రయ్య, వసుంధర

కుర్చీలు నిండాయి

వేదిక మీద వసుంధర, వీరభద్రయ్య కూర్చున్నారు

మా ఆహ్వానం మన్నించి యిక్కడకొచ్చిన మీ అందరికీ మా అభినందనలు అన్నాడు వీరభద్రయ్య

వసుంధర బజ్జరు నొక్కింది పరదా వెనుకవున్న గాయత్రి ముందుకొచ్చి- వరుళ్లకెదురుగా ఒక కుర్చీలో కూర్చుంది 'నమస్కారం అంటూ గాయత్రి చాలా బాగుంది నడక కూడా సూపర్బ్ గొంతు శ్రావ్యంగా వుంది ఈ ఏర్పాట్లే యింత ఘనంగా చేయిస్తే యిక పెళ్లి మరెంత గొప్పగా చేస్తారో అనుకోసాగారు వరుళ్ళు

హోటల్ బోయ్ అందరికీ కూల్‌డ్రింక్స్ యిచ్చి వెళ్లాడు

మీరే మాత్రం కట్నం, కానుకలు కోరుతున్నారు? ఇందులో మొహమాటం లేదు దాపరికం అసలే వద్దు ఈ రోజుల్లో యిది చాలా సింపుల్ మా పరిధి లోపల వుంటే ఆలోచిస్తాం. చట్టవిరుద్ధమే అయినా కట్నాలు తీస్కుంటూనే ఉన్నారు నేటి వరుళ్ళు, నిర్మొహమాటంగా చెప్పండి వసుధర అందరి వైపూ చూస్తూ అంది

ముందు మీరేం యిస్తారో చెప్పండి అన్నారు నలుగురైదుగురు వరుళ్ళు మిగిలిన వారి వైపు

గాయత్రి లేచి చెప్పింది నా గురించి మీకు తెలుసు మేము పది పదిహేను వేల కట్నం యివ్వాలనుకుంటున్నాం పెళ్లి ఖర్చులు మరో పదివేలయినా అవుతాయి కదా

ఏదో సణుగుడు వినిపించింది

కట్నం తీసుకోవటం అంత అవసరమా? వీరభద్రయ్య ప్రశ్నించాడు

ఓ వరుడు లేచి నిలబడి నవ్వుతూ చెప్పాడు కట్నం అవసరమా అని అడుగుతారేమిటి! మనిషి గాలి నీరు లేక పోయినా బతగ్గలడేమో ఉప్పు లేని పప్పుని తినవచ్చునేమో ఎన్నికల్లో వల్లించిన వాగ్దానాలని నాయకులు అమలుపరచక పోయినా ప్రజలు పట్టించుకోరు కాని కట్నం లేకుండా పెళ్లాడితే అందరూ ముక్కు మీద వేలేసుకుంటారు వారి కోసమైనా కట్నం తీసుకో వాల్సిందే అని

ఆడదానికీ, మగాడికీ వున్న తేడాకు గుర్తింపు నిచ్చేది కట్నం మగాడి చదువు, ఉద్యోగంకు పెట్టుబడి కట్నం జీవితాంతం పెళ్లాన్ని పోషించేందుకు తీసుకొనేదే కట్నం మరో వరుడి అభిప్రాయం

అయితే కొందరు ఆదర్శంగా వివాహాలు చేసుకుంటున్నారే?' ప్రశ్నించింది గాయత్రి

రెండో వరుసలోని వరుడు నవ్వుతూ చెప్పాడు ఎవరిష్టం వారిది ఆదర్శాలు ఆవేశాల్లో వల్లించేవి ఆదర్శ వివాహం చేసుకున్నారని పత్రికల్లో ప్రకటిస్తున్నారే గాని వారిలో ఎంతమంది సుఖంగా సంసారాలు చేస్తున్నారు? రెండు పూటలా భోజనం చేస్తున్నారు? కట్నం అని నీచంగా అనడమేమిటి! బంధువుల్ని, స్నేహితుల్ని సాగనంపేందుకు మనం బస్టాండులకి, రైల్వేస్టేషన్‌కి వెళ్లటంలేదూ! వారికి కాఫీ, భోజనాలు, బహుమతులు చూడటం లేదూ! అందుకు మనం బాధపడుతున్నామా అధికార పక్షంలోని నాయకులు, మంత్రులు ఎన్నో అవినీతి పనులు చేసి, కోట్లు స్వాహా చేస్తున్నారు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి పత్రికలు రాస్తున్నాయి ప్రజలు చదువుతున్నారు మరి అవినీతికి అడ్డుకట్టపడిందా! కాబట్టి దేని దారి దానిదే అని సరిపెట్టుకుని మన దారిలో నడవడమే అసలైన నిజాయితీ

ఈ రోజుల్లో డబ్బుల్లేకుండా ఏం జరుగుతోంది ఎవరు ఏం చేసినా, చూసినా, ఆలోచించినా డబ్బు గురించే! పుట్టినప్పట్నుంచీ చచ్చేవరకూ డబ్బు ప్రతి

విషయంలో నూ అవసరం కనిపిస్తుంది మంచికీ చెడుకీ, న్యాయానికీ, అన్యాయానికీ ధర్మానికీ, అధర్మానికీ కొలబద్ద డబ్బు ఒక్కసారి ఖర్చు చేస్తే దాని గురించి ఆలోచించే పని వుండదు భోజనం అయ్యాక వక్కపొడి వేసుకున్నట్టుగా, నెలయ్యాక జీతం తీసుకున్నట్టుగా పెళ్ళి ముందు కట్నం తీసుకోడం ఓ అవసరం ఓ సరదా ఓ సాంప్రదాయం ఓ ఆచారం కాలేజీల్లో ఎన్నో పదవులు పొంది యిప్పుడు కట్నం మీద పరిశోధన చేస్తున్న ఓ వరుడి అభిప్రాయం యిది

ఈ విధంగా చాలామంది వరుళ్ళు కట్నాన్ని సపోర్టు చేస్తూ మాట్లాడేరు దాని ఆవశ్యకతని వక్కాణించారు

మరింక మన కార్యక్రమం ఆరంభిద్దామా అంటూ వీరభద్రయ్య బ్రీఫ్ కేస తెరిచాడు

కానివ్వండి అంది వసుంధర

ఆయన బ్రీఫ్‌కేసు తెరిచి వరుళ్ళకు చూపిస్తూ అన్నాడు ఇందులో డబ్బు అయిదు నిముషాల్లో లెక్క పెట్టాలి అయిదో నిముషంలో అలారం మోగుతుంది అప్పటికి మీ లెక్కింపు పూర్తవాలి

అంత డబ్బు చూడగానే వరుళ్ళ కళ్ళు బైర్లు కమ్మాయి

లెక్కింపు మొదలయింది

కాని ఎవరూ గడువు లోపల పూర్తి చేయలేక పోతున్నారు

ఆ డబ్బు ఎంతో మీకు తెలియదు పోనీ మీరు లెక్కించినంత వరకైనా సంపాదించగలరా ప్రశ్నించింది వసుంధర

చాలా తేలిక అందుకేగా ఆఫీసుల్లో లంచాలు పట్టేది! మా బావ కమర్షియల్ టాక్స్ ఆఫీసులో క్లార్కు ఇప్పుడు రెండిళ్ళు కొని, మరో స్థలం కొనబోతున్నాడు

మా అన్నయ్య బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఆరు లక్షలు సంపాదించాడు

మా కజిన్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఉద్యోగం చేరి రెండేళ్ళు అవుతోంది ఓ లక్ష పట్టేసాడు

ఈ విధంగా జవాబులు చెప్పారు వరుళ్ళు ఆ డబ్బు లెక్కిస్తున్నప్పుడు వారి గుండెలు, కాళ్ళు, చేతులు, కళ్ళు వణుకుతూ అదిరిపోయాయి. అయితే కనబడనీయకుండా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి

చూసారా, మీరు యిప్పుడు పెట్టినపరీక్ష కూడా డబ్బుకు సంబంధించినదే ఇక్కడకొచ్చినందుకూ పారితోషికం కూడా యిస్తున్నారు మేము ఎన్నో పెళ్ళిచూపులకెళ్ళి కాఫీ ఫలహారాలు లాగించేము కాని యిలా చూడలేదు, వినలేదు మీరు కట్నం యివ్వగలరు ఎంతిస్తారో చెప్పండి, అనవసరంగా టైము వేస్టు దేనికి" చివరి వరుసలోని ఓ వరుడు చిరాకుపడ్డాడు

ఈ కట్నం డబ్బంతా గాయత్రి ఇస్తుంది అయితే మీరు పదిహేనుమంది వున్నారు ఇది పురాణకాలం కాదు కలియుగం ఒక్కరితో మాత్రమే తను కాపురం చేయగలదు మీరే చెప్పండి, ఏం చేయమంటారో నిర్ణయం మీది ఆచరణ మాది" అంది వసుంధర అందరి వైపు చూస్తూ

లెక్క పెట్టినంత వరకూ ఎనభై తొంభైవేల దాకా వుంది డబ్బు, ఇంక ఎంత లేదన్నా నలభై వేలదాకా వుండచ్చు ఇది డబ్బుతో ముడిపడ్డ వ్యవస్థ డబ్బు కోసం అత్యాచారాలు, మర్డర్లు, దారుణాలు జరుగుతున్న కాలం వీళ్ళని ఎలా వదిలించుకోవాలి? ఎవరికి వారే తమలోని భుజ బలాన్ని, దౌర్బల్యాన్ని ప్రశ్నించుకుంటున్నారు

ఈ పోటీ ఎందుకు సార్! నేను కాలేజీ ఎన్నికల్లో ఓ ప్రత్యర్థిని అడ్రస్సు లేకుండా, కేసు రాకుండా చూసుకున్నాను ఏ క్షణంలో ఎవరిని ఏం చేయమన్నా చేయగలను చేయించగలను నా దృష్టిలో స్త్రీకి గౌరవం ఉంది ప్రేమ వుంది అనురాగం చూపిస్తాను 'ఆప్యాయత



పంచిపెడతాను మాటలు, చేతల్లోను నేను దుర్మార్గుడ్ని కాని యిప్పుడు నేను ఆ జీవితానికి గుడ్‌బై కొట్టేసాను నాకే మీ గాయత్రినివ్వండి అంటూ అర్థించాడు అరడుగుల వరుడు

మిగిలినవాళ్ళు అతని వైపు గుర్రుగా చూసారు

నో సార్ నేనే ఆమెను వివాహం చేసుకుంటాను వాళ్ళ నెవరినీ నమ్మకండి మీరు చూపిస్తున్న డబ్బుకి ఆశపడి ఏదో చెప్తున్నారు ఆ డబ్బులో సగం నాకివ్వండి నేను సిద్ధం ఘరో వరుడు ముందుకు వచ్చాడు

గౌరవనీయులైన పెద్దలారా చిన్నారి గాయత్రీ నేను నిజం తప్ప మరొకటి చెప్పను చిన్నప్పట్నుంచీ తెలుగులో నే చదువుకున్నవాడ్ని తెలుగు గడ్డ మీద పుట్టినవాడ్ని తెలుగు భాష పట్ల నాకు అశేష ప్రేమాభిమానాలున్నాయి నేను కమ్మగా మాట్లాడతానని, నా మాటల్లో చేతల్లో కమ్మదనం వుందని నాకు చదువు నేర్పిన గురువులు అనేవారు నా గురించి ఎవరినైనా అడిగి తెలుసుకోండి గాయత్రిని నేను ఏభై వేలకు స్వీకరించగలను అంటూ చేతులు జోడించాడు తెల్లటి పైజామా జోడించిన వరుడు

అయ్యా తెలుగు వరుడా, థాంక్స్ ముందు మీరు నిర్ణయించుకోండి నేను ఎవరికైనా భార్యనవ గలను గాయత్రి- వసుంధర, వీరభద్రయ్యల వైపు చూస్తూ తన ఉద్దేశ్యాన్ని చెప్పింది

అవును అన్నట్టు చూసారు వేదికమీది పెద్దలు

ఈనాటి వివాహాల మీద మీ అభిప్రాయం ఏమిటి? వసుంధర ప్రశ్నించింది

ఎవరూ జవాబు చెప్పలేదు

తెలుగు వరుడు లేచి నిలబడ్డాడు మగాడిగా పుట్టినందుకు ఆ జన్మకు న్యాయం చేకూర్చేందుకు

మగజాతికి గొప్పతనం చూపడానికి కన్నవాళ్ల ఆశలు ఫలింపజేసేందుకు మగాడు పెళ్ళి చేసుకోవాలి వాడి రూపం, చదువు ఉద్యోగం ఆస్తిపాస్తుల ననుసరించి కట్నం తీసుకోవటం తప్పే అయినా, యితరుల కోసం ఋణమో ఫణమో

# భంగపాటు

తీసుకోవాల్సిందే లేదంటే ఆ వరుడికి ఏదో అవకరమో అవలక్షణమో వుందని ముద్ర పడేస్తోంది సమాజం ఆ శాపం నుంచి బైటపడేందుకే చిరు కానుక అదే కట్నం రూపంలో మీరంతా పెద్దలు నన్ను ఆశీర్వదించండి

ఇంతకీ మీరెవరో చెప్పలేదు ఒకతడిగాడు

నిజమే బాగా గుర్తు చేశారు అంటూ బజ్జరు నొక్కాడు వీరభద్రయ్య

గుమ్మం దగ్గర నలుగురు పోలీసు అధికారులు నిలబడ్డారు వారిని చూడగానే వరుళ్ళు కంగారుగా లేచి పారిపోయేందు కుపక్రమించారు- వారు చాటుగా తమ మాటలని విన్నారేమోనన్న భయంతో

ఎందుకంత కంగారు, భయం మీరు చెప్పిన మాటలు, అభిప్రాయాలు అన్నీ రికార్డు ప్లేయర్‌లలో రికార్డయాయి పైగా యీ గదిలో జరిగిన కార్యక్రమాన్ని ఆటోమేటిక్ వీడియో కెమెరాలు చిత్రీకరించాయి మీరు రిజిస్టర్లో వివరాలు వ్రాసి సంతకాలు చేసారు బైది బై నేను పోలీసాఫీసర్ని వసుంధరగారు స్త్రీ సమస్యల్ని, వివాహ వ్యవస్థను మెరుగుపరచేందుకు ఏర్పరచిన సంస్థకు కార్యదర్శి దీని పర్యవసానం ఏమిటో బతుకులు ఏమవుతాయో ఒక్కసారి ఊహించుకోండి అంటూ సహోద్యోగుల వైపు చూసాడు వీరభద్రయ్య

వసుంధర రికార్డు ప్లేయర్ని, రిజిస్టరుని తెచ్చి బ్రీఫ్ కేసులో పెట్టింది పక్క గదిలోని వెంటిలేటర్‌కు అమర్చిన రెండు ఆటోమేటిక్ వీడియో కెమెరాలని తీసుకొచ్చాడు వీరభద్రయ్య అప్పటికే మరికొందరు అధికారులు, అనధికారులు గుమ్మం దగ్గరకు చేరారు వరుళ్ళకు చెమటలు పట్టేస్తున్నాయి పగలే అయినా వారికేమీ కనిపించటంలేదు. ధనదాహంతో నోటికొచ్చినట్టు వాగిన నాలుకల్ని స్వగతంలోనే తిట్టుకున్నారు చదువుకున్నా సంస్కార హీనంగా ప్రవర్తించినందుకు సిగ్గు పడ్డారు మగాధిక్యతను డబ్బుతో పెంచుకోవాలన్న తమ దురాశను, అహంకారాన్ని ఆలస్యంగా

## ఓ స్త్రీ నేడురా!

ధరిత్రి పొరలలో  
గార్గి, మైత్రేయివై  
చరిత్ర పుటలలో  
రజియా ఝాన్సీవై  
వెలసిన ఓ స్త్రీ!  
కదలిరా! కదలిరా!  
హిమాద్రి కరిగేలా!  
సముద్రం రగిలేలా!  
ఆత్మహత్య బురఖాలో  
నిఖార్సయిన హత్యలకు  
కంచే చేను మేసే  
దారుణ మానభంగాలకు  
నిలువు దోపిడి వ్యవస్థలో  
విలాస వ్యాపార ప్రకటనలకు  
చరమగీతం ఆలపిస్తూ  
'సబల శక్తి నిరూపిస్తూ -  
కదలిరా! కదలిరా!  
మానవతా నిర్ణేతవై  
మహాభావి నిర్మాతవై  
ఓ స్త్రీ నేడురా!  
మంచు గుండె కరిగేలా!  
యువరక్తం రగిలేలా!  
ఓ స్త్రీ - రేపు కాదు -  
నేడేరా!  
ఓ స్త్రీ నేడు రా!

– కస్తల వేంకట విజయబాబు

గుర్తించారు ఇప్పుడేమనుకుంటే ఏం లాభం!

గాయత్రీ ఎంత పనిచేసావు అన్నాడు తెలుగు వరుడు

'ఏం చేసాను తెలుగు వరుడా నీ కోసం జైలు ఎదురు చూస్తోంది మీ ఫ్రెండ్స్‌ని కూడా తీసుకెళ్ళి తెలుగు పాఠాలు నేర్పు మీకోసం వాళ్ళు ఎదురు చూస్తున్నారు అంది గాయత్రి కసిగా కోపంగా అసహ్యంగా

అప్పటికే అంతా రిసెప్షను కౌంటరు దగ్గరకు చేరారు

పోలీసులు వరుళ్ళని వానులోకి ఎక్కించారు

వీరభద్రయ్య వసుంధర కెమెరాలని, రికార్డు ప్లేయర్లని రిజిస్టర్లని భద్రంగా పట్టుకొన్నారు

థాంక్యూ మిస్ గాయత్రీ. మీ సహాయాన్నీ ధైర్యాన్నీ మేము అభినందిస్తున్నాం మీలాగా ప్రతి యువతీ ముందుకొచ్చి ధైర్యంగా నిలబడినప్పుడు స్త్రీ జాతికి తప్పక మంచి రోజులు వస్తాయి అవసరమయినప్పుడు కబురు చేస్తాం మాతో సహకరించి సాటి స్త్రీలకు సాయపడండి అన్నారు వసుంధర, వీరభద్రయ్య

తప్పకుండా అంది గాయత్రి

పోలీసు వ్యాను ముందుకు సాగిపోయింది

గాయత్రి ఆ వ్యాను వైపే చూస్తోంది ఆ చూపుల్లో ఏదో తృప్తి అనుభూతి కనిపిస్తోంది ఓ మంచి పనికి తాను వేసిన తొలి పునాదిరాయిగా బోధపడింది □

